# రూ.20కే రూ. 2 లక్షల ప్రమాద బీమా



ప్రమాదబీమా ఉపయోగాలు తెలిపే బ్రోచర్‌ను విడుదల చేస్తున్న బ్యాంక్ అధికారులు



సమావేశానికి హాజరైన బ్యాంక్ ఖాతాదారులు, డ్వాక్రా మహిళలు

అనకాపల్లి టౌన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) ప్రతి ఒక్కరూ విని యోగించుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఇన్‌చార్జి షాలినీ మీనన్ తెలిపారు. స్థానిక గుండాల జంక్షన్ శంకరన్ మీటింగ్ హాల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ ఆధ్వర్యంలో జన సురక్ష క్యాంప్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎంఎస్‌బీవై ఖర్చు సంవత్సరానికి రూ. 20 కాగా, రూ.2 లక్షల యాక్సిడెంట్ బీమా వర్తిస్తుందన్నారు. పీఎంజేజేబీవై ఖర్చు సంవత్సరానికి రూ.436 కాగా, 18 నుంచి 55 సంవత్సరాల వారు సహజ మరణం లేదా ప్రమాద మరణానికి రూ. 2 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఖాతాదారులందరూ ఈ బీమా పథకాలను బ్యాంకులో నమోదు చేసుకో వాలని కోరారు. అనంతరం ప్రమాద బీమా ఉపయోగాలు తెలిపే బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ రీజనల్ హెడ్ జితేంద్రశర్మ, డీఆర్‌డీఏ పీడీ శచీదేవి, డ్వాక్రా మహిళలు తదిత రులు పాల్గొన్నారు.